సంగెం: ఎల్గూర్‌రంగంపేట చెరువు కట్టపై మైసమ్మ గుడి వద్ద పూజలు



రాయపర్తి: కొత్తూరు చెరువుకట్టపై..



పర్వతగిరి: అన్నారం పెద్దతండాలో వంట చేస్తున్న ఎమ్మెల్యే రమేశ్



ఖానాపురం: ధర్మారావుపేటలో..



ఉత్సాహంగా చెరువుల పండుగ

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో గురువారం ప్రజలు, బతుకమ్మలు బోనాలతో చెరువుల పండుగను ఉత్సహంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని చెరువు కుంటల కట్టమైసమ్మల వద్ద పూజలు చేసి, బోనాలు సమర్పించి, బతుకమ్మ ఆడి, సహపంక్తి భోజనాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



నల్లబెల్లి: రంగయ్య చెరువులో పూజ చేస్తున్న పెద్ది సుదర్శన్ రెడ్డి తదితరులు



ఖానాపురం: బతుకమ్మలతో వెళ్తున్న ఎంపీపీ



పర్వతగిరి: చౌటపల్లిలో బతుకమ్మ, బోనాలతో ఎమ్మెల్యే అరూరి, మహిళలు



నర్సంపేట రూరల్: ముగ్దుంపురంలో బతుకమ్మలతో..



చెన్నారావుపేట: మైసమ్మ గుడి వద్ద ప్రజాప్రతినిధుల పూజలు



నల్లబెల్లి: : బోనం ఎత్తుకుని నృత్యం చేస్తున్న యువకులు, మహిళలు



సంగెం: గవిచర్లలో ర్యాలీగా వెళ్తున్న ప్రజలు, ప్రజాప్రతినిధులు



నెక్కొండలో..



గీసుకొండ: బతుకమ్మతో వస్తున్న ఎంపీపీ సౌజన్య



నెక్కొండలో..



సంగెంలో..



ఖానాపురం: రంగాపురంలో బతుకమ్మ ఆడుతున్న తహసీల్దార్ సుభాషిణి, మహిళలు



నల్లబెల్లి: బతుకమ్మ, బోనాలతో స్వాగతం..



చెన్నారావుపేట : అమీనాబాద్‌లో..



రాయపర్తి: పెర్కవేడు చెరువులో పూజలు



నర్సంపేట రూరల్: దాసరిపల్లిలో..



దుగ్గొండి: పీజీతండాలో..

క్లుప్తంగా

దరఖాస్తు చేసుకోవాలి

ఖానాపురం : కులవృత్తిదారులకు ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం పొందేందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు సూచించారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల వ్యాప్తంగా కులవృత్తులపై ఆధారపడిన వారు ప్రభుత్వం అందించే రూ. లక్ష సాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన జిల్లా సంక్షేమాధికారి



నర్సంపేట : మహిళా అభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారి వి.శారద గురువారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ మేరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణంలో ఈనెల 13వ తేదీన నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యక్రమ నిర్వహణపై వివరాలు అడిగి విజయవంతం చేయాలని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నర్సంపేట ప్రాజెక్టు సీడీపీఓ పి.రాధిక, నల్ల భారతి ఉన్నారు.

కారు-బైక్ ఢీ..

వర్ధన్నపేట : కారు-బైక్ ఢీకొన్న ఘటనలో మహిళకు గాయాలయ్యాయి. గురువారం వర్ధన్నపేట పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్ వద్ద తొర్రూరు నుంచి వస్తున్న కారు వర్ధన్నపేట పట్టణంలోకి యూ టర్న్ తీసుకుంటుండగా డీసీ తండాకు చెందిన గుగులోత్ రవి, మంగమ్మ దంపతులు బైక్‌పై వస్తూ కారును ఢీ కొట్టడంతో మంగమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను చికిత్స నిమిత్తం వెంటనే ఆస్పత్రికి తరలించారు.

చికిత్స పొందుతున్న రేషన్ డీలర్ మృతి



బాబురెడ్డి(ఫైల్)

వర్ధన్నపేట : వర్ధన్నపేట పట్టణానికి చెందిన రేషన్ డీలర్ కోమాండ్ల బాబురెడ్డి (68) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడు. కోమాండ్ల బాబురెడ్డి రేషన్ డీలర్ల సంఘం మండలాధ్యక్షుడిగా, జిల్లా నాయకుడిగా సేవలు అందించాడు.

విద్యుదాఘాతంతో గేదె..



రాయపర్తి : మండలంలోని సూర్య తండా గ్రామానికి చెందిన రామావత్ రమణకు చెందిన పాడిగేదె గ్రామంలోని వాటర్‌ట్యాంక్ పక్కనే ఉన్న మిడిల్‌పోల్‌కు బిగించిన విద్యుత్ వైరు తెగిపడగా అటువైపు వెళ్లిన గేదె వైర్లకు తగలడంతో గురువారం అక్కడికక్కడే మృతిచెందింది. రూ.70వేల విలువ గల పాడిగేదె మృతిచెందడంతో రమణ కుటుంబం ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు లూస్ వైర్లను సరిచేయాలని కోరినప్పటికీ పట్టించుకోలేదని దీంతోనే తన పాడిగేదె మృతిచెందిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

మాస్కులు ధరించి దాడి..

వర్ధన్నపేట : ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మాస్కులు ధరించి తనపై దాడి చేసి తీవ్ర గాయాల పాలుచేశారని బండౌతపురం గ్రామానికి చెందిన పిడుగు అశోక్ గురువారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై ప్రవీణ్‌కుమార్ కథనం ప్రకారం.. మండలంలోని బండౌతపురం గ్రామానికి చెందిన అశోక్ తన వ్యవసాయ పంట క్షేత్రంలో పనులు చేసుకుంటుండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మాస్కులు ధరించి దాడి చేశారు. దీంతో తన తలకు బలమైన గాయమై రక్తస్రావం అయింది. తమకు కుటుంబ కలహాలు ఉన్నాయని అనుమానిత వ్యక్తుల వివరాలు ఇవ్వడం జరిగిందని, బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

సాయం అందించాలి

ఆత్మకూరు: మైనారిటీ చేతివృత్తిదారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని టీకేఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ వలీ గురువారం ప్రకటనలో కోరారు. బీసీ కుల వృత్తిదారులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ప్రభుత్వం అదే మాదిరిగా మైనారిటీలకు కూడా లక్ష రూపాయలు సాయం అందించాలని డిమాండ్ చేశారు. మైనారిటీల్లో అనేక మంది నిరుద్యోగులు ఉన్నారని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పడినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క రుణం అందించలేదని తెలిపారు.

సంక్షేమ సంబరంలో భాగస్వాములు కావాలి

రాయపర్తి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు(శుక్రవారం) నిర్వహించే తెలంగాణ సంక్షేమ సంబురాల్లో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి కోరారు. గురువారం మండలకేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో డీఆర్‌డీఓ పీడీ సంపత్‌రావుతో పాటు, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, పలుశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొననున్నట్లు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపీడీఓ కిషన్, ఏఓ గుమ్మడి వీరభద్రం, ఎంపీఓ రామ్మోహన్, ఏపీఎం అశోక్, సోమశేఖర్, శృతి తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

వర్ధన్నపేట : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండుగను పురస్కరించుకుని బుధవారం కోనారెడ్డి చెరువు వద్ద ఏర్పాట్లు చేస్తుండగా, మాజీ జెడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి మద్యం తాగి దుర్భాషలాడుతూ వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ రవీందర్‌పై దాడి చేయడాన్ని నిరసిస్తూ మున్సిపల్ అధికారులు, సిబ్బంది, రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, రీసోర్స్ పర్సన్లు నల్లబ్యాడ్జీలు



నిరసన తెలుపుతున్న అధికారులు, సిబ్బంది

ధరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట గురువారం నిరసన తెలిపారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న సునీల్ కుమార్ రాజ్

నర్సంపేట రూరల్ : గ్రామాల్లోని జీపీ సిబ్బందితో పారిశుద్ధ్య పనులను సమర్థవంతంగా పంచాయతీ కార్యదర్శులు చేపట్టాలని ఎంపీఓ సునీల్ కుమార్ రాజ్ అన్నారు. నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామంలోని పలు కాలనీల్లో డ్రెయినేజీ, చెత్తా చెదారాన్ని జీపీ సిబ్బంది తొలగించారు. ఆయా పనులను ఎంపీఓ గురువారం పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి అనిత, సిబ్బంది పాల్గొన్నారు.

‘ఉత్సవాల పేరుతో కోట్లాది రూపాయలు దుర్వినియోగం’

నర్సంపేట రూరల్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను దుర్వినియోగం చేస్తోందని ముగ్దుంపురం ఎంపీటీసీ చీకటి స్వరూప విమర్శించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం చెరువు పండగ కార్యక్రమాన్ని ముగ్దుంపురం ఎంపీటీసీ బహిష్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడిచిన, రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా ప్రజలు అవకాశం ఇచ్చినప్పటికి, ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. రానున్న కాలంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలన్నారు.

భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి



పూజలో పాల్గొన ఎమ్మెల్యే పెద్ది దంపతులు



ఖానాపురం: విగ్రహాలను ఊరేగిస్తున్న గ్రామస్తులు

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నెక్కొండ : ప్రతీ ఒక్కరు దైవం పట్ల భక్తిభావం పెంపొందించుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నాగారం గ్రామంలో నిర్మించిన నూతన శివాలయం, రామాలయం, నవగ్రహాలు, ధ్వజ స్తంభం ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది, జెడ్పీ ఫ్లోర్ లీడర్ స్వప్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో దాత పాపారావు, సర్పంచ్ జిల్లె సుదర్శన్, కార్యదర్శి రాజశేఖర్, ఉప సర్పంచ్ ఆటికె సుభద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠాపన ఉత్సవాలు

ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేటలో నూతనంగా నిర్మించిన రామాలయం, శివాలయం వద్ద ప్రతిష్ఠాపన ఉత్సవాలు గురువారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. పూజారుల వేదమంత్రోచ్ఛరణల నడుమ భూతబలి, యాగశాల ప్రవేశం, గణపతి పూజ, పంచగవ్య ప్రసన్న, విగ్రహాలకు జలాధివాసం చేపట్టారు. ముందుగా గ్రామ పుర వీధుల్లో విగ్రహాలను ఊరేగించారు.

వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి కృషి

దామెర: మండలంలోని ల్యాదెళ్ల గ్రామంలో గల వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తానని రెడ్‌క్రాస్ చైర్మన్, బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ విజయచందర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వేంకటేశ్వరస్వామి ఆలయ పునఃప్రతిష్ఠాపన ప్రారంభ కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్వామివారి కల్యాణ మహోత్సవం, హోమం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ స్వామివారి గరుడ విగ్రహం, ఉత్సవ విగ్రహాలను ఆయన ప్రతిష్ఠాపన చేశారు. అలాగే విజయచందర్ రెడ్డి-సుదేష్ణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పునఃనిర్మాణ దాతగా స్వామివారికి సేవచేసే అవకాశం వచ్చిందని, స్వగ్రామమైన ల్యాదెళ్లలో ఆలయ నిర్మాణం చేయడం పట్ల ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రావణ్య, గ్రామ పెద్దలు మహిపాల్ రెడ్డి, నర్సింహారెడ్డి, ప్రదీప్ రెడ్డి, దిలీప్ రెడ్డి, రమేష్ రెడ్డి, సుభాష్ రెడ్డి, నాయకులు హింగె శ్రీనివాస్, మాందాటి శ్రీకాంత్, పిట్టల రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా నిలిచి..

పర్వతగిరి : ఇంట్లో పని చేసే వారికి భోజనం పెట్టి నెల జీతం ఇవ్వడం సహజం. ఎప్పుడైనా ఆపద వస్తే ఆదుకోవడం మామూలే.. కానీ ఇంట్లో పని చేసే వంట మనిషి కుటుంబానికి అండగా నిలిచి మేమున్నామంటూ భరోసా కల్పించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దంపతులు. తమ ఇంట్లో 20సంవత్సరాలుగా వంట మనిషిగా పని చేస్తుంది మల్లం కోమల. కోమల కుమార్తె శ్రీలేఖను మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం జయపురం గ్రామానికి చెందిన సుధాకర్‌తో వివాహం నిశ్చయమైంది. కోమల నిరుపేద కావడంతో ఆమె కుమార్తె వివాహ ఖర్చులు మంత్రి దంపతులు భరించడమే కాకుండా తమ స్వగృహంలో గురువారం దగ్గరుండి పెళ్లి జరిపించారు. వంట మనిషి కుమార్తె వివాహాన్ని వైభవంగా నిర్వహించడంతో వివాహానికి హాజరైన వారంతా సంతోషం వ్యక్తం చేసి మంత్రి దంపతులను అభినందించారు.

కొండాపురంలో మంత్రి పర్యటన

రాయపర్తి : మండలంలోని కొండాపురంలో గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పర్యటించారు. గ్రామంలో జరిగిన ఓ వివాహవేడుకలో పాల్గొన్న అనంతరం కాలికి శస్త్ర చికిత్స చేయించికొని విశ్రాంతి తీసుకుంటున్న మార్కెట్ డైరెక్టర్ ఎనగందుల మురళిని ఆయన పరామర్శించారు. ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి పూస మధు, తేరాల యాకయ్య, ఎద్దు రమేష్ పాల్గొన్నారు.



వివాహానికి హాజరైన మంత్రి దంపతులు

మంత్రిని కలిసిన పద్మశాలి సంఘం నాయకులు

పర్వతగిరి : రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును గురువారం చర్లపాలెం పద్మశాలి సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా స్పందించిన మంత్రి దయాకర్‌రావు రూ.10లక్షలు మంజూరు చేశారు. నిధులు మంజూరు చేసిన మంత్రికి సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మండల రైతుబంధు కో ఆర్డినేటర్ అనుమండ్ల దేవేందర్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి, నాగన్న, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

● రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ చారి

నడికూడ: రాష్ట్రంలో టీటీడీపీ అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నోజు శ్రీనివాస్‌చారి కోరారు. మండలంలోని పులిగిల్ల గ్రామంలో గురువారం సమ్మక్క-సారలమ్మ వనదేవతలను దర్శించుకున్న అనంతరం తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఇంటింటికీ కరపత్రాలను అందించారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధిని మరిచిపోయారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర రైతు ప్రచార కార్యదర్శి, నాయకులు లక్కం ప్రకాశ్, గంగబోయిన రవీందర్, రామన్న, దిలీప్, శివ, చంద్రమౌళి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చేపలకోసం ఎగబడిన జనం



రాయపర్తి : మృగశిర కార్తె కావడంతో మండలకేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో చేపలను విక్రయించగా జనాలు కొనేందుకు ఎగబడ్డారు. దీంతో గ్రామాల్లో మృగశిర కార్తె సందడి నెలకొంది.

అంగన్‌వాడీలో చిన్నారులకు అక్షరాభ్యాసం

నర్సంపేట : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని నర్సంపేట-4 అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ మేరకు గురువారం అంగన్‌వాడీ టీచర్ నల్ల భారతి ఆధ్వర్యంలో గురువారం పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లుతో కలిసి ప్రీ స్కూల్ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో గడ్డం భవాని, తల్లులు పాల్గొన్నారు.

తిమ్మరాయినిపహాడ్‌లో..

చెన్నారావుపేట : మండలంలోని తిమ్మరాయినిపహాడ్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్లు మేరీ, అరుణ, మేరీ రాజ్యం పాల్గొన్నారు.



చెన్నారావుపేట: అక్షరాభ్యాసం చేయిస్తున్న సూపర్‌వైజర్ మంజుల

ఘనంగా భగవాన్‌దాస్ జయంతి

హన్మకొండ చౌరస్తా: వరంగల్ నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎస్ఆర్ఎస్‌పీ కెనాల్ ద్వారా నగరానికి నీరు తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి, పేదల నాయకుడు బీఆర్ భగవాన్‌దాస్ అని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కమ్యూనిస్టు నాయకుడు బీఆర్ భగవాన్‌దాస్ 93వ జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల జంక్షన్‌లోని భగవాన్‌దాస్ విగ్రహానికి వినయ్‌భాస్కర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ పేదల హక్కుల సాధనకు అవిశ్రాంతంగా పోరాడిన యోధుడు భగవాన్‌దాస్ అనపి కొనియాడారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ నగర ప్రజలకు తాగునీరు అందించేందుకు అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి పర్యటన నేపథ్యంలో బంద్‌కు పిలుపునిచ్చి సమస్య పరిష్కారానికి భగవాన్‌దాస్ కృషి చేయాలని గుర్తుచేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ వీరగంటి రవీందర్, కానుగంటి శేఖర్, భగవాన్‌దాస్ కుమారులు ఉన్నారు.